**కథ**

"నాన్నగారి దగ్గర్నించి ఇంకా ఉత్తరం రాలేదా?" చలపతి రెండురోజుల్నించి తండ్రి ఉత్తరం కోసం ఎదురుచూస్తున్నాడు. విశేషాలు ఉన్నా లేకపోయినా క్రమం తప్పకుండా వారానికి ఒక ఉత్తరం రాయడం సుబ్బారావుగారి అలవాటు. ఉద్యోగరీత్యా చలపతిరావుగారు, అతని భార్య రామలక్ష్మి కలకత్తాలో ఉంటున్నారు. కొత్తగా పెళ్లయిన యువజంట స్వేచ్ఛగా ప్రణయ విహారం చేస్తున్నారు. రామలక్ష్మి తల్లిదండ్రులు, చలపతి తల్లిదండ్రులు వాళ్ల వాళ్ల స్వస్థలాల్లో ఉంటున్నారు.

# ఎవరికి ఎవరో

వీళ్లిద్దరూ చలపతి ఉద్యోగ బదిలీల వల్ల దేశమంతా తిరుగుతున్నారు. రామలక్ష్మి తండ్రి ఇంకా సర్వీసులోనే ఉన్నారు. ఆ ఊళ్ళోనే ఉద్యోగం చేస్తున్న కొడుకు, చదువుకుంటున్న ఇంకో కూతురున్నారు. రామలక్ష్మికి తల్లిదండ్రులను గురించిన చింత ఎక్కువ. ఎప్పుడైనా అడపాదడపా గుర్తొచ్చినప్పుడు ఒక ఉత్తరం ముక్క రాసి పడేస్తుంది. ఇంతసేపూ తనూ, తన భర్త- సంసారం ధ్యాస ఆ అమ్మాయికి.చలపతిరావు సంగతి వేరు. ఎప్పుడూ అతనికి తల్లిదండ్రుల ధ్యాసే. వాళ్లుండేది కనీస సదుపాయాలు కూడా లేని మారుమూల ప్రదేశం. వేంద్ర గ్రామం. సుబ్బారావుగారు స్కూలు టీచరుగా చేసి రిటైరయ్యారు. పెద్దలిచ్చిన ఆస్తికానీ, ఉద్యోగం చేసి ఆయన సంపాదించి నిలవ చేసుకున్నది కానీ ఏమీ లేదు. జీతం డబ్బులతోనూ, డిపార్టుమెంట్ ఇచ్చే ఋణ సదుపాయంతోనూ ఎలాగో అమ్మాయి పెళ్లి, అబ్బాయి చదువు బాధ్యతలు నెరవేర్చుకున్నారు. వాళ్లిద్దరూ స్థిరపడిపోయాక సుబ్బారావుగారు, భార్య సూరమ్మ పెన్షన్ డబ్బులతో ఉన్న ఊళ్ళోనే కాలక్షేపం చేస్తున్నారు. ఉద్యోగం వచ్చిన కొత్తలో సుబ్బారావుగారింకా ఉద్యోగం చేస్తూండటంతో చలపతి ఒంటరిగానే ఒక రూంలో ఉండేవాడు. ఎప్పుడైనా సెలవు మీద వెళ్లి తల్లిదండ్రులతో రెండ్రోజులు గడిపి వచ్చేవాడు. చలపతికి చిన్నతనంలో 'హోమ్ సిక్‌నెస్' ఎక్కువగా ఉండేది. తల్లిదండ్రుల్ని వదిలి ఉండాలంటే బెంగపడేవాడు. ముఖ్యంగా అతనికి తల్లి అంటే ఎంతో ప్రేమ.

"అమ్మ... అమ్మ" అంటూ కొంగు పట్టుకు తిరిగే చలపతిని చూసి 'అమ్మకూచి' అని అందరు ఏడిపిస్తూండేవారు. సాధారణంగా అందరికీ వయసు పెరిగేకొద్దీ అమ్మానాన్నల మీద శ్రద్ధ తగ్గుతూ ఉంటుంది. కానీ వయసుతో పాటు అతనికి తల్లిదండ్రుల పట్ల ప్రేమ, మమకారం పెరుగుతూ వచ్చింది. రెండ్రోజులు సెలవు వస్తే చాలు. తన పల్లె వేంద్ర వెళ్ళి తల్లి ఒడిలో వాలిపోవాలని తహతహలాడిపోయేవాడు. దూరప్రయాణం కావటం వల్ల ప్రయాణంలోనే ఎక్కువ సమయం గడిచిపోయి, ఇంట్లో ఉండే కాలం తక్కువగా ఉండేది. రెండు మూడు సంవత్సరాలు ఉద్యోగం చేసాక రామలక్ష్మితో చలపతిరావుకి వివాహం జరిగింది. అమ్మా, నాన్నల అభిప్రాయం పాటిస్తూ తప్పకుండా శిరసావహించే చలపతి వాళ్లకి నచ్చిన పిల్లనే చేసుకున్నాడు. రామలక్ష్మి అతనికి చాలాబాగా నచ్చింది.

అయితే రామలక్ష్మికి- అతనికీ స్వభావరీత్యా చాలా వ్యత్యాసం ఉంది. ఆమె కాస్త ప్రాక్టికల్ టైపు లేడీ. అతనేమో సెంటిమెంట్ పాలెక్కువైన భావుకుడు. ఆమె ఎదుట అతనెంతో భావోద్రేకంతో చెప్పే మాటలన్నీ ఆమెకు చాలా స్వల్ప విషయాలుగా తోస్తాయి. మొదట్లో భర్తగారనే గౌరవం వల్ల కాస్త శ్రద్ధగా వినేది. కానీ-పోనుపోనూ పట్టించుకోవటం మానేసింది. పెళ్ళై కొత్తకాపురం పెట్టిన నెలలోపే వచ్చిన పండగ సెలవులకి అమ్మానాన్నల దగ్గరికి బయల్దేరాడు. "మొన్ననేగా వచ్చాం. అప్పుడే ఎందుకు. సెలవు కూడా తక్కువ కదా. ఎందుకు లీవ్ వేస్టు చేసుకోవడం" అంది రామలక్ష్మి.

"అబ్బే అలాకాదు. అమ్మానాన్న అక్కడ ఒంటరిగా ఉన్నారు. చెల్లాయి కూడా అత్తగారింట్లో వుంది కదా. మనం వెళితే కాస్త వాళ్లకి తృప్తిగా ఉంటుంది" అని ఎలాగో ఒప్పించాడు ఆమెని అతను. రామలక్ష్మిని ఒప్పించాడు అనటం కంటే అతణ్ణి నొప్పించలేక ఆమె ఒప్పుకుంది అనడం సబబు. ఆ పండక్కి వెళ్లి వచ్చారు.

సుబ్బారావుగారు బి.పి.తో బాధపడుతున్నారు. సూరమ్మగారి ఆరోగ్యం కూడా ఏమంత బాగాలేదు. రోజురోజుకీ ఏదో ఒక రుగ్మత. "పోనీ మాతో వచ్చేయండి నాన్నా... అక్కడ అందరూ కలిసి ఉండొచ్చు" అన్నాడు చలపతి.

భర్త అనుకోనివిధంగా ప్రపోజ్ చేసేసరికి బిత్తరపోయింది రామలక్ష్మి. తరువాత అవునండీ అని సన్నగా నవ్వేసి ఊరుకుంది. అందులో తగిన స్పందన చలపతికి కనిపించలేదు. "ఎందుకురా ఆచారిగారి మందులు బాగానే పనిచేస్తున్నాయి. ఏం ఫరవాలేదు. దూరాభారం. భాష కాని భాష. ఆ కలకత్తా మహానగరంలో మేం ఎక్కడ ఉండగలం. మాకల్లా ఈ రామలింగేశ్వరస్వామి, గోపాలస్వామి దేవాలయాలు, ఈ గోస్తనీ నది, ఈ గోదావరి- ఈ గోవు పాదాలే సుఖం. సొంత ఇల్లు, ఉన్న వూరూ వదిలి ఎక్కడికీ రాలేం.

వాళ్లలా అంటారని రామలక్ష్మి ముందే ఊహించింది. కాకపోతే నిన్నకాక మొన్న పెళ్ళై తేనె వెన్నెలలో హాయిగా గడుపుతున్న తమమధ్య పానకంలో పుడకలా ఎక్కడైనా వస్తారా. ఈయన పిలవటం చెప్పాలి! ఏం మనిషో అనుకుంది మనసులో. పెద్దవాళ్లపట్ల పెద్ద నిర్లక్ష్యభావమేమీ లేకపోయినా- వాళ్ళు వచ్చి తమతో వుంటే తమ స్వేచ్ఛకు అంతరాయమన్న మోడరన్ థింకింగ్ రామలక్ష్మిది. మనసులో ఎంత దిగులు పడ్డా తల్లిదండ్రుల్ని అక్కడే వదిలి భార్యతో కలకత్తాకు తిరుగు ప్రయాణం తప్పలేదు చలపతికి.

కాలం గడుస్తోంది. మూడు సంవత్సరాలు ఉద్యోగం చేసిన కలకత్తా మహానగరాన్ని వదిలి బదిలీమీద హైదరాబాద్ చేరారు. మోహన్ ఖాళీ చేసిన పోర్షన్‌లోనే చలపతి రామలక్ష్మి చేరారు. అన్ని వసతులతోనూ ఉన్న మూడు గదుల పోర్షన్. పక్క పోర్షన్‌లోనే ఓనర్సు ఉంటారు. వాళ్ళు ఇద్దరే భార్య, భర్త. పిల్లలు ఉద్యోగరీత్యా విదేశాలలో స్థిరపడిపోతే వీరిద్దరూ ఇక్కడే ఉండిపోయారు. ఇద్దరూ వయోవృద్ధులు. ఆయన గవర్నమెంట్‌లో మంచి పొజిషన్‌లో ఉండి రిటైరయ్యారు. "అమ్మాయ్... అమ్మాయ్" అంటూ ఆవిడ రామలక్ష్మిని ఆప్యాయంగా పలకరిస్తూంటుంది.అప్పుడప్పుడు పదినిమిషాలు ఆయన కూడా వచ్చి చలపతితో పిచ్చాపాటీ మాట్లాడి వెళుతుంటాడు. ఈ కొత్త స్నేహంలో రామలక్ష్మికి విశేషం కనబడలేదు కాని చలపతిరావుకి మాత్రం ఆత్మీయత కనిపిస్తోంది. హైదరాబాద్ నుంచి వేంద్ర పెద్దదూరం కాకపోయినా ఇంతవరకూ తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లలేకపోయాడు. మనసులో ఆత్మీయత లోపించి దూరం పెంచుకుంటే అనుబంధ బాంధవ్యాలు దూరదూరంగా ఉండిపోతాయని బాధపడుతుంటాడు.

"ఏమిటి బామ్మగారూ... అదిటివ్వండి. నేను తగిలిస్తాను" వేంకటేశ్వరస్వామి పటాన్ని గోడకు తగిలించాలని ప్రయాసపడుతున్న ఆమెతో అన్నాడు చలపతి. "తాతగారేరి" ఫొటో తగిలించి సరిగా ఆనిందో లేదో గమనిస్తూ అడిగాడు. "పార్కుకి వెళ్లారు. వస్తారు. కాఫీ తెమ్మంటావా బాబూ" ఆవిడ ఆప్యాయంగా అడిగింది. ఇంట్లో మంచి మోడల్ ఫర్నిచర్, దేనికీ లోటులేదు. మార్బుల్ టేబుల్ మీద ఇద్దరి పిల్లల ఫ్యామిలీ ఫొటోస్ అందంగా లామినేషన్‌తో కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.

"వద్దండీ. మీ భాస్కర్, పద్మజల దగ్గర్నించి లెటర్స్ వస్తున్నాయా?" "ఆ... నెలకొకటి తప్పనిసరిగా రాస్తారు" ఆవిడ నిర్లిప్తంగా ఫొటోలు చేతిలోకి తీసుకుని పమిట కొంగుతో ప్రేమగా తుడిచింది. "తాతగారు రిటైరయ్యాక మీరు వాళ్లదగ్గరికి వెళ్లిపోయుండాల్సింది" అన్నాడు. ఆవిడ మెల్లిగా నవ్వింది.

"ఒకసారి వెళ్లి వచ్చాం. అక్కడ ఇమడలేకపోయాం. అక్కడంతా ఒకటే వేగం. క్షణం ఆగి ఒకరినొకరు పలకరించుకునే తీరిక ఉండదు. కుటుంబంలో భార్య, భర్త, పిల్లలు అంతా అంతే. ఎవరి ప్రపంచం వారిది. నిమిషం విశ్రాంతి ఉండదు. అదో వింత ప్రపంచం... వచ్చేసాం.

అవును కర్మభూమి అనుకునే మనదేశంలోనే మ...


షికీ, మనిషికీ మధ్య అంతరాల అగాథంలా పెరిగిపో
తుంటే ఇక భౌతికవాదంలో కూరు ుపోయిన విదేశాల
విషయం చెప్పాలా? రెక్కలు వచ్చి ర పక్షుల్లా పిల్లలు
ఎక్కడెక్కడికో ఎగిరిపోతుంటే వెం ు పరిగెత్తలేని పెద్ద
వాళ్ళు పుట్టిపెరిగిన గడ్డనే నమ్ము ని తమ పాత ఛాంద
సాలతో కాలం గడిపేస్తున్నారు.

వాళ్ళని చూస్తుంటే చలపతికి తన తల్లిదండ్రులు
గుర్తుకొస్తారు. వాళ్ళు తమ పట్ల చూపిస్తున్న అపేక్ష
న్లో అతని మనసుకు గొప్ప అను భూతి లభిస్తోంది.

"ఈసారి పండక్కి తాతగా , మామగార్ని
లంచికి పిలుద్దాం" అన్నాడు చ పతి. రామలక్ష్మి
అదోలా అతని వంక చూసి తవ షాగా నవ్వింది.
ఇతని ప్రపోజల్స్ ఏమిటో వింత గా ఉంటాయి?
పక్కవాదాలో వారిని భోజనానికి పిలిచేదేమిటి?
మీరు అనవసరంగా పరిచయా ు పెంచుకుం
టారు. తరువాత బాధపడతారు ' అంది తన
ధోరణిలో.

"మనిషి కనబడితే చాలు వదలరు కదా!
ఏదో మొహం వాచిపోయినట్లు"

"పరిచయం కాదు అది అనుబంధం.
నీకర్థం కాదులే. మొహం వ ుపోయినట్లు
మనిషి కనబడితే చాలు వదల న్నావు కదా!"
అతను ఆమె వాడిన మాటకి కాస్త నొచ్చుకు
న్నాడు. "నిజంగానే లక్ష్మీ! మని కి కావాల్సింత
డబ్బు, బిల్డింగ్స్, ప్రాపర్టీస్ వుంటే చాలు అనుకునే
మిథ్యా ప్రపంచంలో నువ్వున్నా . మమకారం-
ఆత్మీయత తనవాళ్ల అనురాగం మనిషికి అంతు
లేని సిరిసంపదలని నువ్విప్పుడు గ్రహించలేవు.
నిజంగానే నేను అమ్మా నాన్నల ు మకు మొహం
వాచే ఉన్నాను. ఏదో బలీయమైన శక్తి నన్నిక్కడవా
ళ్లకి దూరంగా కట్టి ఉంచినా, న మనసు మాత్రం
మన వేంద్రలో వాళ్ల చుట్టూ పరిభ్ర మిస్తూ ఉంటుంది.
లక్ష్మీ నా ఈ చిన్న జీవితంలో నేను పోగొట్టుకుంటున్న
అనురాగం అపురూపమైనది, అ ుతమైనది. అందుకే
వాళ్ళ ఆదరణకు నేను మనస్ఫూ గా లొంగిపోయాను.
వాళ్ళు కూడా దూరంలో ఉన్న పిల్లల్ని తలచుకుని
ఎంతో దిగులుపడుతున్నారు. వా ళ్ళ ఇక్కడికి రాలేరు.
వీళ్ళు అక్కడికి వెళ్ళలేరు. మన ఇక్కడ వీరిని ఆద
రిస్తే, మనలా అక్కడ మనవారిని మరొకరు ఆదుకుం
టారని నా గట్టి నమ్మకం. ఈ ధన ప్రపంచంలో మనిషికి
మనిషి దూరమైపోతున్నాడు. బ్బుకి చేరువవుతు
న్నాడు. డబ్బు తాగి, డబ్బు తిని, బ్బునే మనసా
వాచా ఆరాధించి తనలోని మా ుతనాన్ని
కోల్పోతున్నాడు. వాళ్ళ ఆప్యాయ తో నేను
తల్లిదండ్రుల అనురాగాన్ని అ ుభవిస్తు
న్నాను. వాళ్ళు తమ బిడ్డలతో వున్నట్లు
ఆనందిస్తున్నారు. ఈ బంధుత్వం ుజం కాకపో
వచ్చు- ఈ బంధం శాశ్వతం కాక '
వచ్చు.



కానీ మనిషి తనెక్కడ వున్నా
అక్కడ ఈ ప్రేమను, ఆదరాన్ని
రంగరించి మమతల కోవెల
నిర్మించుకుంటాడు."

అతడు ఉద్రేకంగా
మనసు విప్పి
చెప్పుకుపో
తున్నాడు. రామలక్ష్మి వింతగా అతని వంక చూస్తూ అతని
మాటల్ని వింటోంది. అతని మనసులోని దిగులు వేదన
ఆమెకు అర్థం అవుతున్నాయి. నందిస్తే అత్తమామలు
తమమధ్య తిష్టవేసుకుంటారని, తమ స్వేచ్ఛకు భంగం
కలుగుతుందనే ఆలోచించింది కానీ తన
అవివేకంతో అమూల్యమైన కుటుంబ
సంబంధాల్ని దూరం చేసుకుం
టోందా... ఎప్పుడూ చెప్పుల్లో కాళ్ళు
పెట్టుకువస్తారే కానీ నాలుగురోజులు
సెలవు పెట్టి వస్తే మాకు తృప్తిగా
ఉంటుంది' అని దిగాలుగా పలికే అత్త
మామలు గుర్తువచ్చారు. ఉన్న ఒకటి రెండు
రోజులు తమపట్ల అపరిమిత అనురాగాన్ని
చూపి ఆ క్షణాలు శాశ్వతంగా గుండెల్లో పది
లపరచుకునే ఆ వృద్ధుల ఆరాటం తను
అర్థం చేసుకోకపోగా! ఏమిటో మన
లాళ్ళు... అంతా ఛాదస్తం అనుకుం
టుంది.' తన ధోరణికి మురిపెంగా వినుక్కో
కుండా రామలక్ష్మి ఏదో ఆలోచనలో పడడం
అతనికి వింతగా అనిపించింది. ఆమె ఏం
ఆలోచిస్తోందో తెలియకపోయినా, బహుశా
రేపు తమ వార్ధక్యపు దశలో తాము కూడా
ఇటువంటి భావసంఘర్షణకు అతీ
తులం కాదనేమో!

"మామ్మగారూ రేపు మనింట్లోనే
పండుగ చేసుకుందాం. మీరూ, తాత
గారూ పొద్దున్నే ఇక్కడికి వచ్చే
యాలి" అని రామలక్ష్మి అనడం
అతనికి విస్మయంతోపాటు ఆనం
దాన్ని కలిగించాయి.

"ఎందుకమ్మా ఇప్పుడు... నీకు
శ్రమ" అందామె మురిపెంగా. "అప్పే
శ్రమేమిటి?! మీరు మాకోసం చెయ్యటం లేదు
చెప్పండి" మనస్ఫూర్తిగా అంది రామలక్ష్మి.

"ఈసారి యాన్యువల్ లీవ్ ఓ ఇరవై రోజులు
పెట్టండి. అక్కడ... ఇక్కడ సగం సగం గడిపివద్దాం.
పెళ్లయ్యాక మా ఇంట్లోనూ పట్టుమని పదిరోజులు
ఉండలేదు. అమ్మ ఉత్తరాల్లో ఒకటే గోల. నాకూ
అందర్నీ చూడాలని ఉంది. అన్నట్టు తాతగారి చిన్న
బ్బాయి నెలరోజులపాటు ఉండేలా సెలవుమీద
వస్తున్నాడట ఫ్యామిలీతో. వాళ్ళకీ దిగులుండదు
మనం లేమని. ఏమంటారు?!"

ఇది పరిష్కారం కాదు కాని కొంతలో కొంత తృప్తి.
ఉద్యోగపర్వంలో కుటుంబ సభ్యుల మధ్య ఈ
అగాథం అనివార్యమేమో. ఏది ఏమైనా రామలక్ష్మి తన
ధోరణిలోకొచ్చి ఆలోచించి, తన జీవితంతోపాటు తన
మమతల కోవెలలో కూడా దేవతగా రూపుదిద్దుకోవడం
శుభపరిణామంగా అనిపిస్తోంది చలపతిరావుకి.

వడలి రాధాకృష్ణ